జగిత్యాల : సబ్‌జైలు ఎదుట మాట్లాడుతునన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్

తప్పుడు కేసులకు భయపడేది లేదు

- రాజకీయ కక్షతోనే ప్రతిపక్ష నేతలపై కేసులు
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, జనవరి 20: ప్రభుత్వం రాజకీయ కక్షతోనే ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆరోపించారు. ఇలాంటి కేసులకు బెదరబోమని తేల్చిచెప్పారు. శనివారం జగిత్యాల సబ్‌జైలులో హబ్సీపూర్ సర్పంచ్ మారు రాజేశ్వర్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. రాజకీయంగా ఎదుర్కొలేకే కుట్రలు పన్ని తప్పుడు కేసు పెట్టించారని, ధైర్యంగా ఉండాలన్నారు. అన్ని విధాలా పార్టీ, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మాజీ ఎఎంసీ చైర్మెన్ దామోదర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకు జాన్, గంగాధర్, నక్కల రవీందర్‌రెడ్డి ఉన్నారు.

రొడ్డు ప్రమాదంలో ఒకరి మృతి : ముగ్గురికి తీవ్రగాయాలు

జగిత్యాల రూరల్, జనవరి20: జగిత్యాల రూరల్ మండలం పొలాస వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన దయాల రమేశ్ (32), గణేశ్ కల్లెడలోని ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి రాత్రి వేర్వేరు బైక్‌లపై పక్కపక్కనే జగిత్యాలకు వస్తున్నారు. ఈ క్రమంలో పొలాస వద్ద ఒకరి బైక్ ఒకరికి ఢీ కొని పడిపోయారు. తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిఉన్న క్షతగాత్రులను జగిత్యాల నుంచి నేరెళ్ల వైపు బైక్‌పై వెళ్తున్న బాబుకుమార్, సత్తయ్య లేపుతున్న సమయంలో ధర్మపురి నుంచి జగిత్యాలకు బైక్‌పై వస్తున్న ప్రవీణ్ అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బాబుకుమార్ కాలు తెగిపడిపోయింది. రమేశ్‌ను దవాఖానకు తరలించగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గుగులోత్ లత, W/o జగన్, R/o. అంబారిపేట గ్రామం, కథలాపూర్ మండలం, జగిత్యాల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 8-5 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీరం 142.88 చ.గజాలు, అంబారిపేట గ్రామం, కథలాపూర్ మండలం, జగిత్యాల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-01-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సమష్టి కృషితోనే పల్లెల అభివృద్ధి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కలిసి పంచాయతీ భవనాల ప్రారంభం

సారంగాపూర్ : పంచాయతీల భవనాన్ని ప్రారంభిస్తున్న విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్‌పర్సన్

సారంగాపూర్/రాయికల్, జనవరి 20: సమష్టి కృషితోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్ తాండా, కోనాపూర్, నాగనురుల్లో పంచాయతీ భవనాలకు భూమిపూజ చేశారు. సారంగాపూర్ మండలం పెంబట్ల, రాయికల్ మండలం కుర్మపల్లి, వడ్డేలింగాపూర్‌లో పంచాయతీ భవనాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంతాసురేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ మార్చిలోగా సర్పంచులకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో సుమారు 3 వేల పంచాయతీలను ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే రబీ పంటలకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంపదను పెంచి పేదలకు పంచారని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పూర్వం ఆర్పల్లి, కొనాపుర్, పెంబట్ల జగిత్యాల నియోజక వర్గంలో ఉండేవని ఈ గ్రామాలతో ఎక్కువగా సాన్నిహిత్యం ఉండేదన్నారు. సర్పంచులు బిల్లు లు రాలేదని ఆందోళన చెందవద్దని మార్చిలోగా చెల్లించేందుకు సర్కారు సిద్ధంగా ఉన్నదన్నారు. అలాగే ఏకకాలంలో రుణమాఫీకి కట్టుబడి ఉన్నదన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ వసంత మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఇక్కడ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, సర్పంచులు పాంపర్తి లక్ష్మి, ఆకుల జమున, భూక్యా సంతోష్, రాజన్న, దమ్మ గంగు, ఎంపీటీసీలు మమత, విమల, వైస్ ఎంపీపీ సురేందర్, పాక్స్ చైర్మన్లు నరసింహారెడ్డి, మల్లారెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ బాపి రాజు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సుధాకర్‌రావు, మండల కో ఆప్షన్ అమీర్, ఈఈ రహమాన్, డీఈ మిలింద్, ఎంపీడీవో రాజేందర్, రాయికల్‌లో ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ అశ్విని జాదవ్, సర్పంచులు సుమలత, రవి తదితరులు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో వేద పారాయణం

ధర్మపురి,జనవరి 20: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 24వరకు శ్రీ ప్రేమికవరద వేదపరిపాలన సభ ఆధ్వర్యంలో వేద పారాయణం నిర్వహిస్తున్నారు. మూడో రోజైన శనివారం 21 మంది వేద పండితులు సంపూర్ణ సామవేద పారాయణం, హోమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యుడు రామన్న, పండితులు పాల్గొన్నారు.

వరదకాలువలో పడి ఒకరి మృతి

ఇబ్రహీంపట్నం, జనవరి 20 : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వర్‌రావుపేట శివారులోని వరదకాలువలో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు. కోరుట్లలోని అల్లమయ్యగుట్ట చెందిన ఈర్నల శ్రీనివాస్ (43) రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శనివారం మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట శివారులోని వరద కాలువలో మృతదేహం నీటిలో తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి కోరుట్ల పోలీసులకు సమాచారం అందించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు, కూమారుడు, భార్య ఉన్నారు.

దుబ్బ రాజన్న ఆలయంలో విప్, ఎమ్మెల్సీ పూజలు

సారంగాపూర్, జనవరి20: పెంబట్ల శ్రీదుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని శాలువాలతో సన్మానించి స్వామివారి చిత్రపటాలను అందజేశారు. బీర్‌పూర్ ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ పద్మ-రమేశ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రావు, విండో చైర్మన్ నవీన్ రావు, సర్పంచ్ రాజన్న, మాజీ జడ్పీటీసీ సరళ, ఎంపీడీవో రాజేందర్, ఈవో అనూష పాల్గొన్నారు.

మహా బైక్‌ర్యాలీని విజయవంతం చేద్దాం

ధర్మపురి, జనవరి 20: ఈ నెల22న అయోధ్యలో శ్రీరామమందిర ప్రతిష్ఠ సందర్భంగా ధర్మపురిలో నిర్వహించే మహా బైక్ ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఐక్య వేదిక, రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 9గంటలకు పట్టణంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

మెట్‌పల్లి,జనవరి20:మెట్‌పల్లి పట్టణంలోని మైనార్టీ గురకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ)లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపతి శనివారం తెలిపారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ వచ్చే నెల 6 వరకు కొనసాగుతుందన్నారు.

మోడల్ స్కూల్‌లో ..

పెగడపల్లి, జనవరి 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి రవి శనిఆరం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న సీట్ల భర్తీకి గాను ఈ నెల 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు.

ఇంటర్‌లో అడ్మిషన్లు ప్రారంభం

జగిత్యాల టౌన్, జనవరి 20 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ, బలహీన వర్గాలకు చెందిన పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు రక్తనమూనా నిర్ధారణ పరీక్షలు

ఇబ్రహీంపట్నం, జనవరి 20 : వేములకుర్తిలో జిల్లా పరిషత్ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు చాట్ల గణేశ్ ఆధ్వర్యంలో ఉచిత రక్తనమూనా నిర్ధారణ పరీక్షలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కోదండపాణి, బాలరాజ్, నాయకులు వెంకటాద్రి, దేవదాస్, రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు శుద్ధ జలకేంద్రం అందజేత

కోరుట్ల రూరల్, జనవరి 20 : కల్లూరు ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన చిట్నేని శైలజ-జగన్‌రావు దంపతులు శనివారం వారి తండ్రి మురళీధర్‌రావు స్మారకార్థం శుద్ధజలాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఉపాధ్యాయులు ప్రవీణ్, సతీశ్, రాజేశ్వర్‌రెడ్డి, నాగరాజు, రాజేశ్ పాల్గొన్నారు.

'బేటీ బచావో.. బేటీ పడావో'

మెట్‌పల్లిరూరల్, జనవరి 20: ఆత్మనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం 'బేటీ బచావో.. బేటీ పడా వో' కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత, పౌష్టికాహారం, బాలికలను చదివించడం, పురుషులతో సమాన అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఉపసర్పంచ్ విజయ్, హెచ్ఎం సతీశ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రాయికల్, జనవరి 20 : రాయికల్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో వీరలక్ష్మి, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, జనరల్ స్పెషలిస్ట్ గౌతమి, టీచర్లు వనజ, జ్యోతి, సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తుల రద్దీ

కొడిమ్యాల(మల్యాల), జనవరి 20 : కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. అర్చకులు పూజలు నిర్వహించి స్వామివారిని దర్శింప చేసి ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈవో వేంకటేశ్వర్లు, సూపరింటెండెంట్లు సునీల్,శ్రీనివాస్ శర్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సారంగాపూర్, జనవరి20: విద్యుత్ మరమ్మతుల కారణంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరలో అంతరాయం ఏర్పాడుతుందని ఏఈ సతీశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ఆలయ ప్రాంగణాల్లో 'శుద్ధి'

ధర్మపురి, జనవరి 20: ప్రధాని మోదీ పిలుపు మేరకు శనివారం అక్కపెల్లి రాజేశ్వరాలయం, జైన ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ బీజేపీ మండలాధ్యక్షుడు గంగారాం, ధర్మపురి పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల, జనవరి 20: యువజన సంఘాల ప్రతినిధులు శుభ్రం స్వచ్ఛ తీర్థ ప్రచారం కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీరామాలయ పరిసరాల్లో పేరుకు పోయిన చెత్త, చెదారాన్ని తొలగించారు. ఇక్కడ మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మహేశ్, హేమంత్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

బుగ్గారం సర్పంచ్ సస్పెన్షన్

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 20 : బుగ్గారం సర్పంచ్ సుమలతను ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తూ కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శనివారం ఉత్వర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించి నిధులు దుర్వినియోగపర్చారని గ్రామానికి చెందిన గంగారెడ్డి లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా రూ.51వేలు దుర్వినియోగం అయినట్లు ధ్రువీకరణ అయింది. దీనిపై వివరణ కోరినప్పటికీ సరైన స్పందన రానందున పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం సర్పంచ్‌ను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 20 : జిల్లా వ్యాప్తంగా చోరీకి గురైన, పోగొట్టుకున్న 32 సెల్ ఫోన్లను పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్సీ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 198 మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేశామన్నారు. ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ జానీ మియా, ఆర్ఎస్ఐలు దినేష్, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్ మృతి

కొడిమ్యాల(మల్యాల),జనవరి 20 : మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగ మల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నాయకులు మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

శ్రీరాముడి శోభాయాత్ర

జగిత్యాల, జనవరి 20: అయోధ్యలో ఈ నెల 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో శ్రీరాముని శోభాయాత్ర శ్రీ రామ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. శ్రీరాముడు, అంజన్న వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు.

మున్నూరు కాపు ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల /జగిత్యాల అర్బన్, జనవరి 20 : సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల -2024 క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఒకరికొకరు సహకరించుకుంటూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. సంఘం ఇక్కడ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు రవిబాబు, గౌరవాధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, అధ్యక్షుడు అశోక్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు హరిఅశోక్ కుమార్, మహేశ్, మమత, రచన, సురేశ్, శంకర్, పల్లికొండ మహేశ్, డాక్టర్లు సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొడుకు కొడుతున్నాడని తండ్రి ఫిర్యాదు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 20 : తనను పోషించడం లేదని, వైద్యం చేయించమంటే కొడుకు కొడుతున్నాడని ఓ తండ్రి జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల సంరక్షణ కౌన్సెలింగ్ ట్రిబ్యునల్ చైర్మన్ నర్సింహమూర్తికి ఫిర్యాదు చేశారు. సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్గటూర్ మండలం ముత్తునూర్ కు చెందిన కొండపర్తి సుందరాచారికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రి పోషణను మరువడమే కాకుండా కొట్టడంతో ట్రిబ్యునల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేయించామన్నారు.

జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పెగడపల్లి, జనవరి 20: బతికపల్లిలో శనివారం అధికారులు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి, ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో పుల్లయ్య, ఎస్‌బీఐ, శాతవాహన బ్యాంక్ మేనేజర్లు, ఎంపీటీసీ అనసూర్య, బీజేపీ మండలాధ్యక్షుడు కొమురెల్లి పాల్గొన్నారు.

మేడిపల్లి, జనవరి 20 : మేడిపల్లి మండలం దమ్మన్నపేట, కాచారం, భీమారం మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. సర్పంచులు సురేశ్, చిట్యాల సురేశ్, అరుణ, ఎంపీటీసీలు అర్జున్, లక్ష్మి, రాజన్న పాల్గొన్నారు.

కొడిమ్యాల(మల్యాల), జనవరి 20 : మల్యాల మండలంలోని రాజారాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలిపే క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, మౌనిక, రాధ, శైలజారాణి, వేణు ఉన్నారు.

మెట్‌పల్లి, జనవరి 20: సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని 26వ వార్డులో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పం యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ బీజేపీ పట్టణాధ్యక్షుడు రమేశ్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు పరిశీలన

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 20 : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని చిలుకవాడ, పురాణిపేటలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, పురాణిపేట మండల పరిషత్ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సందర్శించి ఓటరు నమోదు తీరు పరిశీలించి బూత్ లెవల్ అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. 22 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందని, 18సంవత్సరాలు నిండిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు, తహసీల్దార్ వరందన్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, జనవరి 20 : మండలంలోని తిమ్మాపూర్, యామాపూర్ గ్రామాల్లో ఓటరు నమోదు ప్రక్రియను శనివారం తహసీల్దార్ ప్రసాద్ పరిశీలించారు.

మల్లాపూర్, జనవరి 20: ముత్యంపేట, హుస్సేన్‌నగర్, రాఘవపేట, మొగిలిపేట గ్రామాల్లో చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియను శనివారం తహసీల్దార్ వీర్‌సింగ్ పరిశీలించారు.

విధుల్లో చేరనే లేదు.. అంతలోనే బదిలీలు

జిల్లాలో పలువురు సీఐల బదిలీలు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 20 : జిల్లాలో ఇటీవల పోస్టింగ్ పొందిన సీఐలు విధుల్లో చేరకముందే బదిలీ ఉత్వర్వులను క్యాన్సిల్ చేస్తూ తాజాగా జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ ఐజీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఈ నెల 12న మల్టీజోన్ ఐజీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ధర్మపురి సీఐగా విధులు నిర్వహిస్తున్న రమణమూర్తి స్థానంలో సతీశ్‌కు పోస్టింగ్ ఇవ్వగా, తాజాగా భూపాలపెల్లి సీఐ అమర్‌నాథ్‌రెడ్డిని ధర్మపురి సీఐగా, జీ సతీశ్‌ను ఐజీ కార్యాలయానికి, సీసీఆర్‌బీ కరీంనగర్ ఇన్‌స్పెక్టర్ దామోదర్‌రెడ్డిని మల్యాల సీఐగా, మల్యాల సీఐగా ఈ నెల 12న పోస్టింగ్ పొందిన జగిత్యాల ఎస్‌బీఐ నాగేశ్వర్‌రావు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా, జగిత్యాల టౌన్ సీఐగా పోస్టింగ్ పొందిన బుద్దే స్వామికి సీసీఆర్‌బీ రామగుండంకు పోస్టింగ్ ఇస్తూ తాజాగా ఉత్వర్వులు జారీ చేశారు.

అయోధ్యకు గోటితితో ఒలిచిన అక్షింతలు

కథలాపూర్, జనవరి 20 : దుంపేటకు చెందిన దొప్పల రమేష్ ఆధ్వర్యంలో గోటితితో ఒలిచిన వడ్ల గింజల అక్షింతలను అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి వీహెచ్‌పీ ట్రస్ట్ ద్వారా తీసుకెళ్లారు. కథలాపూర్, మేడిపల్లి, రుద్రంగి మండలాల్లో 41 రోజుల కఠిన దీక్షతో అక్షింతలను ఒలిచినట్లు రమేశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, పరమేశ్, శివకుమార్, శివ, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధ్యాపకుడికి డాక్టరేట్

కోరుట్ల, జనవరి 20: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడు రాజశేఖర్‌కు డాక్టరేట్ వచ్చింది. రాజశేఖర్ 'ఏ కంపారిటివ్ అనాలిసిస్ ఆఫ్‌ది ప్రొ టెయల్ ఆఫ్ ఉమెన్ ఇన్ విక్టోరియన్ సోవెల్స్' అనే అంశంపై డాక్టర్ వందన శ్రీవాస్తవ పర్యవేక్షణలో పరిశోధనకు గాను దిగ్లోకల్ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి వికాస్ భరద్వాజ్ డాక్టరేట్‌ను ప్రకటించారు. ప్రిన్సిపాల్ వాసవి తదితరులు అభినందించారు.

నవోదయ ప